బీఆర్ఎస్‌తోనే భరోసా..

విప్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, నవంబర్ 21 : హఫీజ్‌పేట్ డివిజన్ సాయి నగర్ యూత్ కాలనీకి చెందిన బీజేపీ మోచీ సంఘం ప్రతినిధులు పార్టీ నేత అక్బర్ ఆధ్వర్యంలో విప్ గాంధీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విప్ గాంధీ మాట్లాడుతూ.. సబ్బండ వర్ణాలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని వారి ఆశీర్వాదంతో ఎన్నికలలో హ్యాట్రిక్ విజయం తథ్యమన్నారు. ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేసిన ఏకైక సీఎం కేసీఆర్ అని, రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజల దరికి చేరనున్నాయని గాంధీ పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగు గౌరవం గుర్తింపు ఉంటుందని ఆయన స్పష్టం చేసారు. పార్టీలో చేరిన వారిలో శివతాకూర్, మాధవ్, నందన్ తదితరులున్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్‌కు చెందిన నాయీ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్, మాజీ కార్పొరేటర్ రంగారావుల ఆధ్వర్యంలో విప్ గాంధీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ మేరకు వారికి గులాబీ కండువా కప్పి స్వాగతం పలికారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ మోచీ ప్రతినిధులతో విప్ గాంధీ

ప్రచారంలో భాగంగా ఇస్త్రీ చేస్తున్న విప్ గాంధీ, చిత్రంలో కార్పొరేటర్ రోజాదేవి

అరెకపూడి గాంధీ గెలుపు ఖాయం

ఎమ్మెల్యే గాంధీకి మద్దతుగా ప్రచారం

కొండాపూర్, నవంబర్ 21 : అభివృద్ధికి కేరాఫ్‌గా నిలుస్తున్న బీఆర్ఎస్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీకి మద్దతుగా మంగళవారం ఆమె డివిజన్ పరిధిలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజులరెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమాలకు కేరాఫ్‌గా నిలుస్తున్న బీఆర్ఎస్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గాంధీని గెలిపించాలన్నారు.

శేరిలింగంపల్లిలో అరెకపూడి గాంధీకి తిరుగులేదు

శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ గెలుపుకు తిరుగులేదని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ అన్నారు. అరెకపూడి గాంధీకి మద్దతుగా మంగళవారం ఆయన డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని తనదైన శైలిలో ఓటర్లలో జోష్ నింపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న కృషి, ప్రజల సంక్షేమానికి అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు మెచ్చుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

చందానగర్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ మంజులరెడ్డి

కార్పొరేటర్ల ముమ్మర ప్రచారం..

మియాపూర్, నవంబర్21 : మియాపూర్, వివేకానంద నగర్, హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, డివిజన్‌లలో గాంధీకి మద్దతుగా కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, మాధవరం రోజాదేవి, నార్నె శ్రీనివాస్‌రావు, దొడ్ల వెంకటేశ్ గౌడ్‌లు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

బొటానికల్ గార్డెన్ వాకర్స్‌ను కలిసిన పృథ్వీ..

శేరిలింగంపల్లి, నవంబర్ 21: అభివృద్ధిని ఆదరించాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా మరోసారి బీఆర్ఎస్ పార్టీ తరుపున అరెకపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కుమారుడు పృథ్వీగాంధీ అన్నారు. మంగళవారం కొత్తగూడ బొటానికల్ గార్డెన్ సమీపంలో ఆయన బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. హైటెక్ నియోజకవర్గంగా పేరొందిన శేరిలింగంపల్లిలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుచేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం జరిగిందని, స్థానిక ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలని, దేశంలో మరెక్కడ లేని విదంగా అనేక ప్రజా సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రంలో శేరిలింగంపల్లి అభివృద్ధి సాదిస్తుందని ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, బొటానికల్ గార్డెన్ వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్ డివిజన్‌లో పార్టీ శ్రేణులతో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

ఆల్విన్ కాలనీ డివిజన్‌లో ఓ గృహిణికి కరపత్రం అందిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్

కొత్తగూడ బొటానికల్ గార్డెన్ వాకర్స్‌ను కలిసి ప్రచారం నిర్వహిస్తున్న అరెకపూడి పృథ్వీగాంధీ

ఓటేస్తామని..మాటిస్తున్నాం

ముమ్మరంగా ఓటర్ల అవగాహన కార్యక్రమాలు..

మియాపూర్, నవంబర్ 21 : ఐటీ కేంద్రమైన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు నియోజకవర్గ ఎన్నికల అధికారులు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆర్‌వో శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు యూసీడీ విభాగం ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి ఓటరు అవగాహన కార్యక్రమాన్ని లైట్ హౌజ్ కార్పొరేషన్ ఆవరణలో ఓటరు మంగళవారం నిర్వహించారు. మహిళలు సహా పొదుపు సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పీవో ఉషరాణి మాట్లాడుతూ ఈనెల 30 వ తేదీన జరగనున్న పోలింగ్‌లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు దేశ భవిష్యత్‌ను నిర్దేశిస్తుందని, ఓటు హక్కు కలిగిన వారు ఓటింగ్‌లో పాల్గొనాలని, నిర్లిప్తతను వీడాలని సూచించారు. దేశంలోనే అత్యధిక ఓటర్లున్న నియోజకవర్గంగా శేరిలింగంపల్లి గుర్తింపు కలిగి ఉందని, అధిక శాతం ఓటింగ్ ద్వారా ఆదర్శంగా నిలవాలని పీవో ఉషారాణి పిలుపునిచ్చారు. పొదుపు మహిళలు ఓటు హక్కు వినియోగంపై మరింతగా ప్రజలలో చైతన్యం నింపాలన్నారు.

సెల్ఫీ పాయింట్ వద్ద ఓ మహిళ

ఓటరు అవగాహన కార్యక్రమానికి హాజరైన మహిళలు, పొదుపు సంఘాల ప్రతినిధులు

వృద్ధులు, వికలాంగులకు

ముగిసిన ఇంటి నుంచి ఓటింగ్ ..

ఆర్‌వో కార్యాలయంలో పోలీసులకు ప్రారంభమైన రెండు రోజుల ఓటింగ్

శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎన్నికల అధికారి కార్యాలయంలో ఓటు వేసేందుకు క్యూ లైన్లో పోలీసులు

మియాపూర్, నవంబర్ 21 : ఎన్నికలు సమీపిస్తున్న వేళ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు మరింత వేగం పుంజుకున్నాయి. ఈ ఎన్నికలలో తొలి సారిగా వృద్ధులు, వికలాంగులకు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిన సంగతి తెలిసిందే. కాగా అందుకు సంబంధించిన రెండు రోజుల ఓటింగ్ ప్రక్రియ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మంగళవారంతో పూర్తయింది. నియోజకవర్గంలో ఫాం 12 డీ ద్వారా ఇంటి నుంచి ఓటేసేందుకు 80 ఏండ్లు పై బడిన వృద్ధులతో పాటు వికలాంగులు దరఖాస్తులు సమర్పించారు. ఇదిలా ఉంటే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఓటర్లు అయి ఉండి వివిధ ప్రాంతాలలో ఎన్నికల విధులలో పాల్గొనేందుకు వెళుతున్న పోలీసులకు ఇక్కడి నియోజకవర్గ ఎన్నికల అధికారి కార్యాలయంలో రెండు రోజుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది. బుధవారం రెండో రోజూ పోలీసులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కొనసాగనున్నది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నియోజకవర్గంలో 400 మంది వరకు పోలీసులు ఫాం 12 ను ఇక్కడి నియోజకవర్గ ఎన్నికల అధికారులకు సమర్పించారు. తద్వారా వీరంతా ఆర్‌వో కార్యాలయంలో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. నియోజకవర్గ ఎన్నికల అధికారి (ఆర్‌వో) శ్రీనివాసరెడ్డి తన కార్యాలయంలో పోలీసుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఓటింగ్ కౌంటరు వద్దకు ఎట్టి పరిస్థితులలో చరవాణిని అనుమతించవద్దని ఆర్‌వో స్పష్టం చేశారు.

పోలీసుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న నియోజకవర్గ ఎన్నికల అధికారి శ్రీనివాసరెడ్డి

వివిధ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 21: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ కోర్సులతో పాటు వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ అనలిటిక్స్, బీబీఏ, బీఎస్సీ, బీకామ్, బీకామ్ ఆనర్స్ తదితర కోర్సుల మూడు, అయిదో సెమిస్టర్ రెగ్యులర్, ఎమ్మెస్సీ అప్లైడ్ న్యూట్రిషన్, ఎమ్మెస్సీ స్పోర్ట్స్ న్యూట్రిషన్ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ కెమిస్ట్రీ తొమ్మిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 12 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www. osmania. ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT SANGAREDDY

OS.No. 233 OF 2014

Between:
G.Anjaneyulu ...Plaintiff
And
G. Satyamma and 19 others ...Defendants

To,
Shivarathri Naresh S/o. Swamy,
Age: 31 years, Occ: Business,
R/o.H.No: 8-159, Rajiv Nagar,
Tirumalgiri, Chandanagar, Hyderabad
...Defendant No.9

NOTICE

It is hereby informed that in the above OS No. 233 of 2014 was filed for partition, separate possession and cancellation of sale deed and the same is pending before Senior Civil Judge at Sangareddyagainst the defendant no.1 to 20 and the said suit is posted for appearance of the defendant no.9 before the said court, inspite of depositing the process many times, the said defendant no.9 summons were returned as there is no such person as such the Hon'ble court directed to take steps as such a petition was filed by the plaintiff before the Hon'ble Court, upon which the Hon'ble court was pleased to allowed the petition to serve the summons of the defendant no.9 through paper publication for his appearance the case is posted in the said court on 08-12-2023 at 10.30 AM, failing which the orders will be passed by the Hon'ble court as per law.

// By order of the Court//

Sd/- D.NARAYANA
Advocate, Sangareddy